నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
వికారాబాద్
శుక్రవారం 22 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 22, 2023
VIKARABAD
పేజీలు : 8
PAGES

# మత్తుకు చిత్తు కావొద్దు

8



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



# పత్తి రైతు పరేషాన్..

7

**అధికారుల తప్పిదం అన్నదాతలకు శాపంగా మారిన వైనం**

**సీసీఐ కొర్రీలతో పత్తి రైతులకు తప్పని ఇబ్బందులు**

**ఆన్‌లైన్‌లో నమోదైన విస్తీర్ణాన్ని బట్టి కొనుగోలు**

**పంటల నమోదులో తక్కువ విస్తీర్ణం నమోదు చేసిన అధికారులు**

**ఏఈవో, ఆర్‌ఐల ధ్రువీకరణ పత్రాలతో పత్తి కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు**

**తప్పని పరిస్థితుల్లో దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న రైతులు**

**ఆరుగాలం కష్టపడి పండించిన** పత్తి రైతుకు చివరకు చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఓ వైపు వ్యవసాయాధికారుల తప్పిదం, మరోవైపు సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొర్రీలతో పత్తి రైతు చిత్తవుతున్నాడు. గతేడాది సీసీఐ కొనుగోలు కేంద్రాల కంటే ప్రైవేట్ కొనుగోలు కేంద్రాల్లోనే అధిక ధరలు ఉండడంతో రైతులు ఎలాంటి సమస్యలు లేకుండా పత్తిని విక్రయించారు. ఈసారి సీసీఐ కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుండడంతో రైతులంతా ఆ కేంద్రాలకు పోటెత్తుతున్నారు. కాగా, పంటల నమోదు సమయంలో అధికారుల చేసిన పొరపాట్లు పత్తి విక్రయానికి ఆటంకంగా మారుతున్నాయి. ఒక రైతు సాగు చేసిన పత్తి పంట విస్తీర్ణం, వచ్చిన దిగుబడి ఆధారంగానే సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తున్నది. రైతులు అధిక విస్తీర్ణంలో పత్తిని సాగు చేసినప్పటికీ తక్కువ విస్తీర్ణంలో సాగు చేసినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆన్‌లైన్‌లో నమోదైన పత్తి సాగు విస్తీర్ణం ప్రకారం ఎంత దిగుబడి వస్తుందో అంత మేరకే సీసీఐ పత్తిని సేకరిస్తూ, మిగతాది కొనుగోలు చేయడం లేదు. దీంతో అన్నదాతలు సీసీఐ కేంద్రాల్లో పడిగాపులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు. మరికొంతమంది రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో తక్కువ ధరకే ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తి రైతుల గోస చూసి కలెక్టర్ నారాయణరెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆర్‌ఐలు ఇచ్చే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పత్తిని కొనాలని సీసీఐ అధికారులను ఆదేశించారు.

–వికారాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ)

# సాయం అందకపాయే.. సాగుడెట్లా..

## రైతుబంధు డబ్బుల కోసం అన్నదాతల నిరీక్షణ



8

**రంగారెడ్డి జిల్లాలో 4,04,436 మందికి అందాల్సిన సాయం రూ.378.92కోట్లు**

**ఇప్పటివరకు కేవలం 98,011 మంది ఖాతాల్లో రూ.20.11కోట్లు జమ**

**పంటల సాగుకు సమయం మించిపోతుండడంతో ఆందోళన**

**తప్పని పరిస్థితుల్లో అప్పల వేటలో అన్నదాతలు**

**ఓ వైపు యాసంగి పంటల సాగుకు సమయం మించిపోతుండడం..** మరోవైపు చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ సర్కార్ ఏటా రెండు సార్లు సకాలంలో రైతు బంధు అందిస్తే రైతులు దర్జాగా పంటలు సాగు చేసుకునేవారు. కానీ ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. గతంలో మాదిరిగానే పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినా.. అమలులో తీవ్ర జాప్యం చేస్తుండడం అన్నదాతల పాలిట శాపంగా మారుతున్నది. ఈ యాసంగిలో రంగారెడ్డి జిల్లాలో 4,04,436 మంది రైతులకు రూ.378.92కోట్ల సాయాన్ని అందించాల్సి ఉండగా.. ఇప్పటివరకు 98,011 మంది రైతులకు రూ.20.11కోట్లను మాత్రమే అందించింది. కనీసం ఎకరం భూమి ఉన్న రైతులకూ సాయం అందకపోవడంతో వారు వ్యవసాయ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరికొందరు నిత్యం బ్యాంక్ బ్యాలెన్స్ చెక్ చేసుకుంటూ నిరాశకు గురవుతున్నారు. పంటల సాగుకు ఆలస్యమవుతుండడంతో చాలామంది రైతులు అప్పల కోసం వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

-రంగారెడ్డి, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ)



7

# వైద్యారోగ్య శాఖ అప్రమత్తం

- కరోనా కొత్త వేరియంట్ నేపథ్యంలో ముందస్తు చర్యలు
- దవాఖానల్లో కొవిడ్ చికిత్సకు ఏర్పాట్లు ముమ్మరం
- మాస్కులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు